13.11.2001

# భారతీయ రిజర్వు బ్యాంకు
## విదేశీ మారక నియంత్రణ విభాగం
## కేంద్ర కార్యాలయం, ముంబాయి - 400 001

ఎపి. (డిఐఆర్ సిరీస్) సర్క్యులర్ నం.11

ఎ.పి. (డిఐ ఎఫ్ ఎల్ సిరీస్) సర్క్యులర్ నం.1

విదేశీ మారకంలో ఆధీకృత డీలర్లందరికీ

మహాశయా,

**విదేశీ సందర్శనల నిమిత్తం విదేశీ మారకం విడుదల - కరెన్సీ అంశం**

ఇరాన్, లిబియా, ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్, రష్యన్ ఫెడరేషన్, ఇతర స్వతంత్ర రాజ్యాల కామన్వెల్త్ రిపబ్లిక్‌లకు తప్ప మిగిలిన దేశాలకు వెళ్లే ప్రయాణీకులకు యు ఎస్. $ 500 లేదా తత్సమానమైన మొత్తం వరకు విదేశీ కరెన్సీ నోట్లు, నాణేలు రూపంలో విదేశీమారకాన్ని అమ్మడానికి ఆధీకృత డీలర్‌లను, పూర్తి స్థాయి (ఫుల్-ఫ్లెడ్జ్‌డ్) ద్రవ్యమార్పిడిదారులను అనుమతించడమైంది. ఈ దేశాలకు వెళ్లే ప్రయాణీకులకు, రిజర్వు బ్యాంక్ నుంచి పూర్వానుమతి లేకుండా యుఎస్ $ 2000 (యుఎస్ డాలర్లు రెండువేలు మాత్రం) వరకు ఈ గరిష్ఠ పరిమితిని పెంచాలని నిర్ణయించడమైంది. తదనుగుణంగా అధికృతడీలర్‌లు, పూర్తి స్థాయి (ఫుల్-ఫ్లెడ్జ్‌డ్) ద్రవ్యమార్పిడిదారులు, తమకు విడుదల చేసిన మొత్తం విదేశీ మారకం నుంచి యుఎస్ $ 2000 లేదా తత్సమాన పర్యాయమైన మొత్తం వరకు విదేశీ కరెన్సీ నోట్లు, నాణేల రూపంలో విదేశీ మారకాన్ని అమ్మవచ్చు.

2. అధీకృత వ్యక్తులు, ఈ సర్క్యులర్‌లోని విషయాలను తప్పక సంబంధించిన విభాగాల దృష్టికి తీసుకువెళ్లాలి.

3. ఈ సర్క్యులర్‌లోని ఆదేశాలను విదేశీమారకం నిర్వహణ చట్టం 1999 (42 ఆఫ్ 1999), సెక్షన్ 10(4), సెక్షన్ 11(1) పరిధిలో జారీచేయడమైంది.

మీ విశ్వసనీయులు

(గ్రేస్ కోషీ)

చీఫ్ జనరల్ మేనేజర్